విద్యార్థులు చదువులో రాణించాలి

అన్నపురెడ్డిపల్లి, జూలై 10: విద్యార్థులు చదువులో రాణించాలని, సామర్థ్యాలను పెంచుకోవాలని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. రేపటి శాస్త్రవేత్తలుగా ఎదిగేందుకు ఇప్పటి నుంచే పునాదులు వేసుకోవాలన్నారు. తహసీల్దార్ జగదీశ్వర్ ప్రసాద్, ఎంపీడీవో మహాలక్ష్మి, ఎంఈవో సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎర్రగుంటలో వైద్య శిబిరం

అన్నపురెడ్డిపల్లి, జూలై 10: మండలంలోని ఎర్రగుంటలో వైద్య శిబిరాన్ని ఎర్రగుండ ఆస్పత్రి వైద్యాధికారి డాక్టర్ ప్రియాంక బుధవారం నిర్వహించారు. జ్వర పీడితులకు రక్త, వైద్య పరీక్షలు చేసి మందులు ఇచ్చారు.

యూపీఎస్ సందర్శన

చంద్రుగొండ, జూలై 10: మండలంలోని రావికంపాడు ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల(యూపీఎస్)ను ఎంపీడీవో అశోక్ బుధవారం సందర్శించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ పాఠశాలలో కొన్ని రోజులుగా మధ్యాహ్న భోజన పథకం అమలు కాకపోవడంతో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు భూపతి రమేష్ ఆధ్వర్యంలో తల్లిదండ్రులు ఇటీవల నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నేపథ్యంలో పాఠశాలలో బుధవారం మధ్యాహ్న భోజన పథకాన్ని ఎంపీడీవో బుధవారం ప్రారంభించారు. పంచాయతీ కార్యదర్శి కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

ముగ్గురు బాల కార్మికులకు విముక్తి

చంద్రుగొండ, జూలై 10: చంద్రుగొండలో బుధవారం ముగ్గురు బాల కార్మికులకు ఆపరేషన్ ముస్కాన్ టీం విముక్తి కల్పించింది. ఈ పిల్లలతో చట్టు విరుద్ధంగా పని చేయిస్తున్న దుకాణాదారులు ఎండీ సాధిక్‌పాషా, కె.హేమంత్, ఎండీ సమీరపై కొత్తగూడెం సహాయ కార్మిక శాఖాధికారి షర్ఫుద్దీన్ ఇచ్చిన ఫిర్యాదుతో ఎస్సై మాచినేని రవి కేసు నమోదు చేశారు. ముస్కాన్ టీంలో సామాజిక కార్యకర్త భారతి, కొత్తగూడెం ఒకటో పట్టణ ఎస్సై రవికుమార్, కానిస్టేబుళ్లు పూజిత, భిక్షమయ్య, కిషన్ ఉన్నారు.

బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

ఆళ్ళపల్లి, జూలై 10: మండలంలోని రాఘవాపురం పంచాయతీ సీతానగరం గ్రామంలో ఈ నెల 5న పిడుగుపాటుకు బాలుడు మేకల సంతోష్ మృతిచెందాడు. ఆ కుటుంబానికి దాతల సహకారంతో రెండు క్వింటాళ్ల బియ్యాన్ని ఆళ్ళపల్లి ఎస్సై రతీష్ సేకరించి, టేకులపల్లి సీఐ సురేష్‌గౌడ్ ద్వారా బుధవారం అందజేశారు. ఏఎస్సై వెంకటరెడ్డి, పోలీస్ సిబ్బంది కృష్ణమూర్తి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

నోట్ పుస్తకాలు పంపిణీ

దమ్మపేట, జూలై 10: మండలంలోని నాచారం, రాళ్లబంజర, ముకుందాపురం, తొట్టిపంపు గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నోట్ పుస్తకాలు, కంపాస్‌లను సత్తుపల్లికి చెందిన సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకురాలు సుధారాణి బుధవారం పంపిణీ చేశారు. ఆమెకు ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యుత్ లైన్ల మార్పునకు వినతి

దమ్మపేట, జూలై 10: పామాయిల్ తోటల మధ్యలో ఉన్న విద్యుత్ లైన్లను మార్పాలని కోరుతూ రైతులు బుధవారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికలో సీజీఆర్ఎఫ్ చైర్మన్ వేణుగోపాలాచారికి వినతిపత్రం ఇచ్చారు. మండలంలోని గండుగులపల్లిలో బుదవారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక జరిగింది. వినియోగదారులు వినతిపత్రాలు ఇచ్చారు. ఏడీఈ వెంకటేశ్వర్లు, ఏఈఈలు మహేశ్, సాయికిరణ్, సంతోష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పారిపోయిన బాలుడు.. తల్లిదండ్రులకు అప్పగింత

కొత్తగూడెం క్రైం, జూలై 10: హాస్టల్ నుంచి పారిపోయిన బాలుడిని బ్లూ కోల్ట్స్ సిబ్బంది తీసుకొచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు. త్రీ టౌన్ ఇన్‌స్పెక్టర్ కాగితోజు శివప్రసాద్ తెలిపిన వివరాలు.. పాల్వంచ మండలం రేగళ్లగూడేనికి చెందిన పాపయ్య కుమారుడు.. పాత కొత్తగూడెంలోగల ప్రభుత్వ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో చదువుతూ హాస్టల్‌లో ఉంటున్నాడు. పట్టణంలో బుధవారం పెట్రోలింగ్ నిర్వహిస్తున్న త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ బ్లూ కోల్ట్స్ సిబ్బందికి రైల్వే స్టేషన్ వద్ద ఓ బాలుడు అనుమానాస్పదంగా కనిపించాడు. అతడిని వారు చేరదీసి ఆరా తీశారు. హాస్టల్ నుంచి పారిపోయి వచ్చినట్లు తెలుసుకున్నారు. అతడిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తల్లిదండ్రులను పిలిపించి, వారికి కౌన్సిలింగ్ నిర్వహించి, బాలుడిని అప్పగించారు.

మాదక ద్రవ్యాల నివారణకు కమిటీలు

ఇల్లెందు రూరల్, జూలై 10: మాదక ద్రవ్యాల నివారణకు, అవగాహనకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులతో కమిటీలను ప్రిన్సిపాల్ పోలారపు పద్మ బుధవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ నాగేశ్వరరావు, యాంటీ డ్రగ్స్ కమిటీ కన్వీనర్ డాక్టర్ చేకూరి రమేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ టి.రాజు, కోర్డినేటర్ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ

అన్నపురెడ్డిపల్లి, జూలై 10: అంగన్‌వాడీ టీచర్లకు స్థానిక రైతు వేదికలో బుధవారం శిక్షణ కార్యక్రమాన్ని సీడీపీవో నిర్మలాజ్యోతి నిర్వహించారు. సూపర్‌వైజర్లు గంగాజలం, అరుణ పాల్గొన్నారు.

లిటిల్‌ఫ్లవర్స్ జూనియర్ కాలేజ్
2024 ఇంటర్ ఫలితాలలో రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి మార్కులతో
State Top MPC 468/470 MD. Sana Thabassum H.T.No: 2444103090
State Top MPC 468/470 B. Mokshitha H.T.No: 2444103710
State Top MPC 468/470 N. Likitha H.T.No: 2444103088
State Top BIPC 438/440 Vonteddu Glory H.T.No: 2444103011
State Top CEC 489/500 MD. Arshiya Sultana H.T.No: 2444103058
MPC, BIPC, CEC, HEC, MEC E/M & T/M
అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు
మెడికల్ కాలనీ, భద్రాచలం
Cell: 9866810122, 9121183410

KVB కరూర్ వైశ్యా బ్యాంక్ - పాల్వంచ
బంగారు నగల వేలం ప్రకటన
ఈ దిగువ తెలిపిన నగలను బ్యాంక్ వారి బహిరంగంగా వేలం వేయ నిర్ణయించినారు.

వ.సం	ఖాతా సంఖ్య	రుణము తీసుకున్న తేది	పేరు/ గ్రామం	మొత్తం బరువు (గ్రా.లలో)
1	4811951000006268	20-04-2023	మేరుగు రాఘవేంద్ర, పాల్వంచ	24.30 Gms

★ వేలంలో పాల్గొను వారు రూ.10,000/- ధరావత్తు చెల్లించవలెను.
★ వేలం జరుగు స్థలం : వి.కరూర్ వైశ్యా బ్యాంకు, హంధామ స్ట్రీట్, పాల్వంచ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.
★ వేలం జరుగు తేది మరియు సమయం : వి. 22-07-2024 సోమవారం మధ్యాహ్నం 3-00 గం॥లకు
1). పైన తెలిపిన ఋణగ్రహీతలకు గతంలో జారీ చేసిన నోటీసులకు (అవి అందిననూ లేక ఏ కారణము చేతనైనను తిరిగి వచ్చినను) దీనినే ఆఖరి నోటీసుగా భావించవలసినది. 2). ఒక వేళ ఋణగ్రహీత మరణించినచో వారి వారసులుగా కూడా ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. 3).ఒక వేళ ఋణగ్రహీత వారిచే వేలం తేది మధ్యాహ్నం 1గం॥. వరకు మాత్రమే స్వీకరించబడును. 4). విజయవంతమైన పాటదారుడు వేలం తేది సాయంత్రం 4గం॥లోగా ధరావతు మినహా మిగిలిన పాట మొత్తమును చెల్లించి నగలను స్వంత భాద్యత వహించి పొందవలెను. 5). నగల నాణ్యతను పాటకు ముందుగానే పాటదారుడు సరిచూసుకొనవలెను. అందుకు బ్యాకు బాధ్యత వహించజాలదు. 6). ఏ విధమైన ముందస్తు ప్రకటన లేకుండగానే వేలంను పాక్షికంగా గాని, పూర్తిగా గారి రద్దు చేయు అధికారం బ్యాంకుకు కలదు. 7). పాట దారుడు సరైన ఫోటో మరియు చిరునామా రుజువులను ప్రాథమికముగా దాఖలు చేయుట తప్పనిసరి 8). ఇతర పూర్తి నియమనింబంధనల కొరకు పాల్వంచ బ్రాంచినందు సంప్రదించగలరు. 9) అమ్మకపు పన్నును కొనుగోలుదారుడే భరించవలసి ఉంటుంది.
గమనిక : ఈ వేలంలో వచ్చిన మొత్తము వారి యొక్క బాకీకి సరిపడని యెడల మిగిలిన మొత్తానికి ఖాతాదారుల ఖర్చులతోనే లీగల్‌గా చర్యలు తీసుకొనబడును.
ఇట్లు : కరూర్ వైశ్యా బ్యాంకు లి.బ్రాంచి మేనేజర్
Phone : 08744-252220, 252221, Cell 9989076333

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
CHANGE OF NAME
★I, CHANDA SREEMANNARAYANA CHANGED MY NAME AS CHANDA SRIMANNARAYANA S/O. CHANDA RAMA MURTHY, R/O. H.NO.6-4-64, MAIN BAZAR, KOTHAGUDEM- 507101, BK DIST. KMM
నలంద గోల్డెన్ ఆఫర్
★ఓపెన్ 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లొమా, PG. అక్టోబర్ పరీక్షల్లో 100% పాస్ గ్యారంటీ, 10th, ఇంటర్ ఫెయిల్ అయితే రీకౌంటింగ్ ద్వారా పాస్. ఫైన్‌తో అడ్మిషన్స్ కలవు. Ph: 8019383310.
NT-325878
అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

విలువలతో కూడిన విద్యను అందించాలి

కలెక్టర్ జితేష్ వి పాటిల్

మాట్లాడుతున్న కలెక్టర్ జితేష్ వి పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం, జూలై 10 (నమస్తే తెలంగాణ): విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. జిల్లాలోని ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులతో ఆయన బుధవారం పాత కొత్తగూడెంలోని విద్యా శిక్షణ మందిరంలో సమావేశం నిర్వహించారు. విలువలతో కూడిన విద్యను అందించడం ద్వారా విద్యార్థులను సమర్థవంతమైన పౌరులుగా తీర్చిదిద్దాలని కోరారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో సకల సదుపాయాలను ఎలా కల్పించవచ్చో సోదాహరణగా వివరించారు. వన మహోత్సవంలో భాగంగా పాఠశాలల్లో తప్పనిసరిగా చింత, ఉసిరి, వెలగ, కరివేపాకు, మునగ మొక్కలనరు నాటాలని, పూల మొక్కలతో ఫ్లవర్ బెడ్స్ తయారు చేయాలని కోరారు. పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు వర్క్ షీట్స్ అందించనున్నట్లు తెలిపారు. విద్యాప్రమాణాల పెంపు విషయంలో జిల్లాను ఉన్నత స్థానంలో నిలపాలని కోరారు. అదనపు కలెక్టర్ విద్యాచందన, డీఈవో వెంకటేశ్వరాచారి, జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి నాగరాజశేఖర్, సైదులు, సతీష్‌కుమార్, బాలిక విద్యా కో ఆర్డినేటర్ అన్నామణి, ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ మాధవరావు, సమగ్ర శిక్షా ఫైనాన్స్ ఆఫీసర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బూర్గంపహాడ్‌లో తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్నబీఆర్ఎస్ నాయకులు

దుమ్ముగూడెంలో వినతిపత్రం ఇస్తున్న బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు

ఆళ్లపల్లిలో తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

డీఎస్సీ గడువు తేదీని పొడిగించాలి

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు, అధికారులకు వినతులు

బూర్గంపహాడ్/ దుమ్ముగూడెం/ ఆళ్లపల్లి/ కరకగూడెం/ మణుగూరు టౌన్/ పాల్వంచ, జూలై 10: డీఎస్సీ పరీక్ష తేదీ గడువు పెంచాలని బీఆర్ఎస్ మండల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా బుధవారం ఆందోళనలు చేపట్టారు. అనంతరం అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డీఎస్సీ అభ్యర్థులు చదువుకునే వెసులుబాటు లేకుండా, సమయం ఇవ్వకుండా టెట్ రాసిన నెల రోజుల వ్యవధిలోనే డీఎస్సీ నిర్వహించడం దారుణమని అన్నారు. డీఎస్సీ పరీక్షకు మూడు నెలల గడువు పెంచాలని పది రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా అభ్యర్థులు ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం స్పందించడం లేదని విమర్శించారు. పైగా పోలీసు నిర్బంధాలతో అభ్యర్థులను అణిచివేస్తోందని దుయ్యబట్టారు. అందుకే వారికి బీఆర్ఎస్ పార్టీ, విద్యార్థి, యువజన విభాగాలు మద్దతుగా నిలుస్తున్నాయని వివరించారు. బూర్గంపహాడ్, దుమ్ముగూడెం, ఆళ్లపల్లి, కరకగూడెం, మణుగూరు టౌన్, పాల్వంచ మండలాల్లో బీఆర్ఎస్ నాయకులు నిరసన కార్యక్రమాలు చేపట్టి తహసీల్దార్లకు వినతిపత్రాలు సమర్పించారు.

కరకగూడెంలో తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

మణుగూరు టౌన్‌లో...

పాల్వంచలో...

చండ్రుగొండ: ధర్నా చేస్తున్న కార్మికులు

కార్మికుల ధర్నా

చండ్రుగొండ, జూలై 10: ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు, మధ్యాహ్న భోజన పథకం కార్మికులు తమ వేతనాలను పెంచాలన్న డిమాండుతో సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం తహసీల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సీఐటీయూ మండల కన్వీనర్ వెంకటాచారి పాల్గొన్నారు.

టేకులపల్లి, జూలై 10: స్థానిక తహసీల్ కార్యాలయం వద్ద సీఐటీయూ నాయకులు బుధవారం ధర్నా నిర్వహించి, తహసీల్దారుకు వినతిపత్రం ఇచ్చారు. కడుదుల వీరన్న, ఈసం రాణి, శకుంతల, జయ తదితరులు పాల్గొన్నారు.

మణుగూరు టౌన్, జూలై 10: మణుగూరులో సీఐటీయూ నాయకులు ప్రదర్శన నిర్వహించారు. తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చారు. నెల్లూరి నాగేశ్వరరావు, సత్రపల్లి సాంబశివరావు పాల్గొన్నారు.

అశ్వారావుపేట టౌన్, జూన్ 10: తహసీల్దార్ తహసీల్దార్ కృష్ణప్రసాద్‌కు సీఐటీయూ నాయకులు వినతిపత్రం ఇచ్చారు. కేసుపాక నర్సింహారావు, పాశం రాజేశ్వరి, కర్నాటి రాధ, కృష్ణవేణి, సుమతి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

బూర్గంపాడు, జూలై 10: తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బుధవారం తహసీల్దార్ ముజాహిద్‌కు వినతిపత్రం ఇచ్చారు. అనసూర్య, బయ్యా రాము, పద్మ, ఈశ్వరి, పుల్లమ్మ, సులోచన, కనితి బాలమ్మ, నీలం లాలమ్మ పాల్గొన్నారు.

దమ్మపేట, జూలై 10: తహసీల్ కార్యాలయం వద్ద బుధవారం ఆశాలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, మధ్యాహ్న భోజన వర్కర్లు సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. తహసీల్దారుకు వినతిపత్రం ఇచ్చారు. నాయకులు కొప్పుల శ్రీను, రామకృష్ణ, సూరమ్మ, జ్యోతి, శాంతి పాల్గొన్నారు.

కొత్తగూడెం అర్బన్, జూలై 10: సీఐటీయూ నాయకులు బుధవారం తహసీల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. తహసీల్దారుకు వినతిపత్రం ఇచ్చారు. డి.వీరన్న, రాజారావు, దుర్గమ్మ, కళావతి, శైలజ, రత్నకుమారి పాల్గొన్నారు.

ఇల్లెందు రూరల్, జూలై 10: తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీఐటీయూ నాయకులు ధర్నా నిర్వహించారు. తాళ్ళూరి కృష్ణ, ఆలేటి కిరణ్, సాధినేని వెంకటేశ్వర్లు, హజరత్ సుల్తానా, మన్యం మోహన్‌రావు, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి, జూలై 10: తమ వేతనాలను పెంచాలని కోరుతూ ఆశా కార్యకర్తలు తహసీల్ కార్యాలయంలో ఆర్ఐ మధుకు బుధవారం వినతిపత్రం ఇచ్చారు. నెలకు రూ.28 వేలు వేతనం ఇవ్వాలని, చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని కోరారు.

కేఎల్ ఆర్ ఫార్మసీ కాలేజీలో హెల్త్ క్యాంప్

పాల్వంచ, జూలై 10: కేఎల్ఆర్ విద్యాసంస్థల వ్యవస్థాపకుడు డాక్టర్ కే.లక్ష్మారెడ్డి 57వ జయంతి సందర్భంగా కేఎల్ ఆర్ ఫార్మసీ కాలేజీలో కిమ్స్ (ఖమ్మం), సన్‌షైన్ హాస్పిటల్ (హైదరాబాద్) వైద్యులు బుధవారం హెల్త్ క్యాంప్ నిర్వహించారు. దీనిని మున్సిపల్ కమిషనర్ స్వామి ప్రారంభించారు. విద్యాసంస్థల సీఈవో నాగమణి, డైరెక్టర్లు మధుసూధన్‌రెడ్డి, సింధురెడ్డి, సిద్ధార్థ రెడ్డి, మురళీప్రసాద్, కాశీ విశ్వనాథ్, ప్రిన్సిపాల్స్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్లో, రెడ్ కార్డు విధానాన్ని రద్దు చేయాలి

రామవరం, జూలై 10: సింగరేణిలో ఎల్లో, రెడ్ కార్డు విధానాన్ని రద్దు చేయాలని టీబీజీకేఎస్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసన వీరభద్రం డిమాండ్ చేశారు. ఏరియాలోని రామవరం ప్రొఫెసర్ జయశంకర్ కార్మిక భవన్‌లో బుధవారంం సమావేశంలో మాట్లాడారు. కార్మికులు, సూపర్‌వైజర్లపై క్రమశిక్షణ చర్యల్లో భాగంగా ప్రవేశపెట్టిన ఈ విధానాన్ని వెంటనే విరమించుకోవాలన్నారు. వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో నాయకులు వాసికర్ల కిరణ్, కాగితపు విజయ్‌కుమార్, వెంకటేశ్వర్లు, సూర్యనారాయణ, తిరుపతయ్య, సూరజ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ కోర్సుల నిర్వహణపై సమీక్ష

కొత్తగూడెం సింగరేణి, జూలై 10: సింగరేణి సేవాసమితి నిర్వహించనున్న కోర్సుల నిర్వహణపై ఏజీఎం (పర్సనల్) శ్రీనివాసరావు బుధవారం సింగరేణి ప్రధాన కార్యాలయంలో సమీక్షించారు. అధికారులు, సేవాసమితి బాధ్యులు టి.శ్రీనివాసరావు, ఇజాజ్ షరీఫ్, మునీల, సుజాత, మీనా కుమారి, పుష్పలత, రమాదేవి, హిమబిందు, అరుణ, స్వర్ణలత, వహీదా, దీప పాల్గొన్నారు.

వ్యాధుల కాలం.. అప్రమత్తత అవసరం

- డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్ నాయక్

అన్నపురెడ్డిపల్లి/జూలూరుపాడు, జూలై 10: వానకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్‌వో భాస్కర్‌నాయర్ ఆదేశించారు. అన్నపురెడ్డిపల్లి మండలంలోని ఎర్రగుంట ప్రభుత్వ వైద్యశాలను, మండల కేంద్రమైన జూలూరుపాడులోని పీహెచ్‌సీని బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. పరిసరాలను, గదులను, రికార్డులను పరిశీలించారు. వైద్య సేవల వివరాలను తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ... వైద్య సిబ్బంది క్షేత్ర స్థాయిలో పర్యటించి, సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాల్లో వైద్య శిబిరాలను నిర్వహించాలన్నారు. ప్రభుత్వ వైద్యశాలలోనే కాన్పులు జరిగేలా చూడాలని చెప్పారు. డీఐవో డాక్టర్ బాలాజీ, పీవో ఎంహెచ్ఎన్ డాక్టర్ చైతన్య, వైద్యాధికారులు డాక్టర్ ప్రియాంక, డాక్టర్ చేతన్, డాక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే కఠిన చర్యలు

ఇల్లెందు రూరల్, జూలై 10: లైసెన్స్ లేకుండా వాహనం నడుపుతూ పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్‌పీ చంద్రబాను హెచ్చరించారు. ఆయన బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, డ్రగ్స్ నియంత్రణపై అవగాహన సదస్సులో మాట్లాడారు. 18 సంవత్సరాలలోపు విద్యార్థులు ద్విచక్రవాహనాలు నడిపితే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. నూతన చట్టాలు చాలా కఠినంగా ఉన్నాయన్నారు. సైబర్ నేరాలపై 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. మత్తు పదార్థాలకు బానిసలు కావద్దన్నారు. సీఐ సత్యనారాయణ, లైబ్రెరియన్ ఎండి.ఖాసీం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తోర్తి జాన్ తదితరులు పాల్గొన్నారు.

బీటెక్ ప్రవేశ గడువు పెంపు

ఇల్లెందు రూరల్, జూలై 10: జేఎన్‌టీయూ, మంథని, యూసీఈకేయూ (కొత్తగూడెం)లో బీటెక్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తుల గడువును ఈ నెల 20 వరకు పొడిగించినట్లు సింగరేణి జీఎం ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత గని విభాగాల్లో దరఖాస్తులు ఇవ్వొచ్చని పేర్కొన్నారు.

మద్యం మత్తులో కత్తితో దాడి

అశ్వారావుపేట టౌన్, జూలై 10: మద్యం మత్తులో ఓ వ్యక్తిపై యువకుడు కత్తితో దాడి చేశాడు. పట్టణంలోని దొంతికుంట కాలనీకి చెందిన దోమతుట్టి తిరుపతిరావు, ముళ్ళగిరి కార్తీక్ స్నేహితులు. వీరిద్దరూ కలిసి బుధవారం మద్యం తాగి, భద్రాచలం రోడ్డులోని ఓ కార్యక్రమానికి హాజరై భోజనం చేస్తున్నారు. అక్కడ వీరిద్దరి గొడవ మొదలైంది. తోపులాడుకుంటున్న వీరిని అక్కడున్న కొందరు వారించి పంపించేశారు. మద్యం మత్తులోనే ఉన్న కార్తీక్.. ఇంట్లోని కోట కత్తి తీసుకుని దొంతికుంటలోని రామాలయం వద్ద ఉన్న తిరుపతిరావును వెంబడించి దాడి చేశాడు. తిరుపతిరావుకు తీవ్ర గాయాలయ్యాయి. ఆయనను స్థానికులు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కార్తీక్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

దమ్మపేట ఎస్ఐ-2 మృతి

దమ్మపేట, జూలై 10: దమ్మపేట ఎస్ఐ-2 చీమా ఖమ్మంలో బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. ఖమ్మం సాయినగర్‌కు చెందిన ఆయన 1984 బ్యాచ్‌కు చెందిన వారు. ఆయన 25 జనవరి 2023 నుంచి దమ్మపేటలో ఎస్ఐ-2గా పని చేస్తున్నారు. ఆయన మృతిపట్ల ఎస్ఐ సాయికిషోర్ రెడ్డి, ఏఎస్ఐ ప్రతాప్‌రెడ్డి సంతాపం తెలిపారు.

కారు ఢీకొని దంపతులకు తీవ్ర గాయాలు

జూలూరుపాడు, జూలై 10: బైక్‌ను కారు ఢీకొంది. దంపతులకు తీవ్ర గాయాలయ్యాయి. తల్లాడ మండలం గొల్లగూడేనికి చెందిన నగేష్-పద్మ దంపతులు బుధవారం జూలూరుపాడు మండలంలోని సూరారంలోని దశదిన కర్మకు బైక్‌పై వెళ్తున్నారు. జూలూరుపాడులోని సాయిబాబా దేవాలయం వద్ద ప్రధాన రహదారి దాటుతున్న వీరి బైక్‌ను కొత్తగూడెం వైపు నుంచి తల్లాడ వైపు వేగంగా వెళుతున్న కారు ఢీకొంది. నగేష్ చేతులు, కాళ్లు, తలకు తీవ్ర గాయాలయ్యాయి. పద్మ ఎడమ కాలు నుజ్జునుజ్జయింది. వీరిని 108 సిబ్బంది కొత్తగూడెం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

కార్మికుల హక్కులను కాపాడాలని వినతి

భద్రాచలం, జూలై 10: కార్మికుల హక్కులను కాపాడాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయ డీటీ సమ్మయ్యకు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ.. కేంద్రంలోని మోదీ సర్కారు కార్మిక చట్టాల స్థానంలో కొత్త కోడ్‌లను తీసుకొచ్చి కార్మికుల హక్కులను కాలరాయాలని చూస్తోందని ఆరోపించారు. నేతలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆపన్నహస్తం

భద్రాచలం, జూలై 10: పేదరికం, అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న ఓ కుటుంబానికి ఓ సంఘ సేవకుడు ఆపన్నహస్తం అందించాడు. భద్రాచలం జగదీశ్ కాలనీలో నివాసముంటున్న సురేశ్.. హైషుగర్‌తో కంటిచూపు పూర్తిగా కోల్పోయి ఇంట్లోనే ఉంటున్నాడు. ఆయనకు పీజీ చేసే కుమార్తె, డిగ్రీ చదివే కుమారుడు ఉన్నారు. ఆర్థిక పరిస్థితి దృష్ట్యా కుమార్తె ఫీజు చెల్లించే స్తోమత లేదు. ఇల్లు గడిచేందుకు తన కుమారుడికి ప్రైవేటు ఉద్యోగమైనా చూపించాలని స్థానికుడైన పోతుగంటి బాలకృష్ణను సురేశ్ ప్రాధేయపడ్డాడు. బాలకృష్ణ ద్వారా విషయం తెలుసుకున్న సంఘ సేవకుడు గాదె మాధవ రెడ్డి.. సురేశ్ కుటుంబాన్ని పరామర్శించారు. సురేశ్ కుమార్తె ఫీజు కడతానని, కుమారుడికి వారంలో ఒక ప్రవేటు ఉద్యోగం ఇప్పిస్తానని అన్నాడు.

సీతారాములకు వైభవంగా నిత్య కల్యాణం

భద్రాచలం, జూలై 10: భద్రాచలం సీతారామచంద్రస్వామివారి దేవస్థానంలో సీతారాములకు ఆలయ అర్చకులు బుధవారం వైభవంగా నిత్య కల్యాణం జరిపారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచిన అర్చస్వాములు.. స్వామివారికి సుప్రభాత సేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య హోమం, నిత్య బలిహరణం తదితర నిత్య పూజలను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారి నిత్య కల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకొని వచ్చి సంప్రదాయబద్ధంగా కల్యాణం జరిపించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు స్వామి వారి ప్రసాదాలను, శేష వస్త్రాలను అందజేశారు.

గంజాయి రవాణా కేసులో ఇద్దరికి 12 ఏళ్ల జైలు

భద్రాచలం/ కొత్తగూడెం టౌన్, జూలై 10: గంజాయి అక్రమ రవాణా కేసులో ఇద్దరికి 12 ఏళ్